సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

## త్వరలోనే నందిగామలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం

### ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్



**నందిగామ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని పరిధిలోని కాకాని నగర్ లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి వారి కార్యాలయం లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రశాంతంగా నడుస్తుంది. ఓటర్ మహాశయులందరూ 2

# ఎన్టీఆర్ జిల్లాలో....

# 65.69% పోలింగ్





- 78,063 మంది ఓటర్లకుగాను 51,279 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు
- అధికారులు, సిబ్బంది సమన్వయంతో పోలింగ్ ప్రశాంతం
- అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పారదర్శకంగా పోలింగ్
- పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు
- మార్చి 3వ తేదీన గుంటూరులో కౌంటింగ్ ప్రక్రియ
- పోలింగ్ ప్రక్రియను విజయవంతం చేసిన అధికారులు, సిబ్బంది ప్రతిఒక్కరికీ అభినందనలు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో



## వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ పర్యవేక్షణ

- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు
- కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

2లో

మచిలీపట్నం మేజర్ న్యూస్ : ఉమ్మడి కృష్ణ –గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డీకే బాలాజీ వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. గురువారం కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్



## కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయం

- ఓటు హక్కు వినియోగించుకున్న యువతకు అభినందనలు
- గత ఐదేళ్లు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యమైంది
- మహిళల పట్ల తప్పుగా ప్రవర్తించినా, తప్పుగా మాట్లాడినా ఉపేక్షించం
- అప్రజాస్వామిక వాదులు చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సిందే
- ఏపీలో కూటమి పాలనలో రాజ్యాంగబద్ధపాలన సాగుతోందన్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం మేజర్ న్యూస్ : రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడమే ధ్యేయంగా యువత ముందుకొచ్చి ఓట్లు వేస్తుండడం అభినందనీయమని రాష్ట్ర 7

## స్వగ్రామంలో.. బాలయ్య సందడి



- సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తా
- పద్మభూషణ్ అవార్డు రావడం కళామతల్లి ముద్దు బిడ్డలకు గౌరవం
- త్వరలో ఎన్టీఆర్‌కు భారతరత్న
- హిందూపురం శాసనసభ్యులు, సినీ నటుడు, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ

వివరాలు 2లో

మృదువైన, పోషకమైన జుట్టు కోసం ఈ డిఐవై హెయిర్ మాస్క్‌తో...

# వేసవి వేడిని అధిగమించండి!




**విజయవాడ మేజర్ న్యూస్ :** వేసవి కాలం సమీపిస్తోంది, దానితో పాటు మండే వేడిని కూడా తీసుకువస్తుంది, ఇది మీ జుట్టు నుండి తేమను తీసివేస్తుంది, దానితో జుట్టు పొడిగా, నిస్తేజంగా, నిర్వహణ కష్టతరంగా మారుస్తుంది. ఈ సీజన్లో మీ జుట్టును ఆరోగ్యంగా, హైడ్రేట్ గా ఉంచడానికి, సర్కైన పదార్థాలతో దానిని పోషించడం చాలా అవసరం. తేమను లాక్ చేయడానికి, జుట్టును దృఢమైనదిగా చేయడానికి, వేసవి నష్టం నుండి జుట్టును రక్షించడానికి కలబంద, కొబ్బరి ఒక ఖచ్చితమైన చక్కని కలయిక. మీరు ఈ ప్రయోజనాలను పొందడానికి సులువైన ఇంకా ప్రభావవంతమైన మార్గం కోసం చూస్తున్నట్లయితే, పారాచూట్ అడ్వాన్స్డ్ అలోవెరా ఎన్‌రిచ్డ్ కొబ్బరి నూనె వన్-స్టాప్ పరిష్కారంగా ఉంటుంది. అలోవెరా, కొబ్బరి యొక్క మంచితనంతో సమృద్ధిగా ఉన్న ఈ తేలికపాటి, జిగట లేని ఫార్ములా గొప్ప పోషణను అందిస్తుంది, ఎటువంటి అదనపు తయారీ అవసరం లేకుండా, వేసవిలో మీ జుట్టును 2 రెట్లు సున్నితంగా, మృదువుగా చేస్తుంది. డిఐవై నరిషింగ్ హెయిర్ మాస్క్‌ను ఇష్టపడేవారికి, మృదువైన పేస్ట్‌లా తయారుచేయడానికి కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్‌తో తాజా అలోవెరా జెల్‌ను కలపండి. దీన్ని కుదుళ్ల నుండి కొనల వరకు సమానంగా అప్లై చేసి, సున్నితంగా మసాజ్ చేయండి. సుమారు 30 నిమిషాలు అలాగే ఉంచైనా తర్వాత తేలికపాటి షాంపూతో కడిగేయండి. వారానికి రెండు నుండి మూడు సార్లు ఇలా చేయడం వల్ల తేమను పునరుద్ధరిం చడానికి, జుట్టు నిస్తేజతను నియంత్రించడానికి, జుట్టును మృదువుగా, పోషకమైనదిగా చేయడానికి తోడ్పడుతుంది. మీరు డిఐవై హెయిర్ మాస్క్ తయారు చేయాలని ఎంచుకున్నా లేదా ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్న సమర్ధవంతమైన ప్రత్యామ్నాయాన్ని ఎంచుకున్నా, అలోవెరా, కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ యొక్క మంచితనం మీ జుట్టు పోషణతో నిది ఉండేలా, వేసవి అంతా నిర్వహించదగినదిగా ఉండేలా చేస్తుంది. పొడి జుట్టుకు వీడ్కోలు చెప్పండి, మృదువైన, మెరిసే, సులువుగా నిర్వహించదగిన జుట్టును మీ సొంతం చేసుకోండి!

# జీవో 8 వలన వచ్చే ఆటో కార్మికుల ఇబ్బందులను తొలగిస్తాం..



## శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ హామీ

**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడ నగరంలో ఆటోలు నడుపుకొని జీవించేందుకు సిటీ ఆవల ఉన్న ఐదు మండలాల లోని 4500 సీఎన్జీ ఆటోలకు 2015లో జీవో 20 ఇప్పించింది తానేనని ఇప్పుడు వాటితో పాటు అవుట్ ఆఫ్ ఆటోల నగర ప్రవేశానికి అవకాశం లేకుండా వచ్చిన జీవో 8 చాలా అభ్యంతరకరమని విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ రావు అన్నారు. ఫిబ్రవరి 13న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 8 నగరంపై ఆధారపడి జీవిస్తున్న సుమారు 10 వేల మంది ఆటో కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్నదని కావున జీవో 8 రద్దుచేసి ఆటో డ్రైవర్ ఇంటి నుండి 60 కిలోమీటర్లు పరిధిలో ఆటోలు తిరిగేందుకు అవకాశం కల్పించాలని లేదా విజయవాడ చుట్టుప్రక్కల మండలాల అడ్రెస్సులతో నగరంలో తిరుగుతున్న అన్ని ఆటోలను నగరంలోకి మార్చుకునేందుకు అవకాశం ఇస్తూ కొత్త జీవో తీసుకొని రావాలని కోరుతూ గురువారం గద్దె రామ్మోహన్ రావుని ఐఎఫ్టియూ యూనియన్ నాయకులు, ఆటో ఫైనాన్స్ ప్రతినిధులు, ఆటో కన్సల్టింగ్ సభ్యులు కలసి జీవో 8 వలన రాబోవు ఇబ్బందులను, ఆర్థిక భారాలను మూడు వర్గాల ప్రతినిధులు వివరించారు.

ఈ సందర్బంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ఎవరు భయపడాల్సిన పని లేదని ఒక వైపున ఫ్రీ జోన్ అంటూనే మరోవైపు ఆంక్షలు విదిస్తూ వచ్చిన జీవో 8 లోపభూఇష్టంగా ఉందని దానిని సవరించడం లేదా కొత్త జీవో తీసుకొని రావలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ మేరకు తాను తప్పక ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గద్దె రామ్మోహసన్ రావుని కలసిన వారిలో ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం నాయకులు దాది శ్రీనివాసరావు, ముని శంకర్, సిహెచ్ పెద్దిరాజు ఆటో ఫైనాన్స్ ప్రతినిధులు ఎస్ జయప్రకాష్ , విజికె ప్రసాద్, ఎస్ వీరభద్ర రావు, వై విజయచంద్ర బాబు, సిహెచ్ ప్రసాద్, కన్సలటింగ్ సభ్యులు ఎమ్ సాంబశివరావు, పి రాంబాబు, పి రాజా, సామియేలు, వెంకట్, ఎస్విఆర్ ఇఫ్టూ నాయకులు రఫీ, వై అప్పారావు, ఆర్ శ్రీను, వలీ, దుర్గారావు, రాము, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు



### నలుకుర్తి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్ వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నలుకుర్తి రమేష్ తల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు నలుకుర్తి కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, గురువారం స్థానిక 8వ వార్డ్ లో నలుకుర్తి రమేష్ ఇంటి వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నలకుర్తి పృథ్వీ రాజు, వైసీపీ నాయకులు రాజనాల మాణిక్యాలరావు, మట్టా దయానంద్, నలకుర్తి వెంకటేశ్వరరావులతోపాటు పలువురు వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతను ఆదుకోండి...



ధాన్యం కొనుగోళ్లకు ఆదేశాలు ఇవ్వండి...

సీఎం చంద్రబాబుకు మాజీ ఎమ్మెల్యే డివై.దాస్ లేఖ

**పామర్రు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :** కష్టాల కొలిమిలో కొట్టుమిట్టాడుతున్న అన్నదాతలను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే డివై.దాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ వ్రాశారు. కృష్ణా జిల్లాలో ధాన్యం కొనుగోలుకు తక్షణం ఆదేశాలు ఇవ్వాలని ఆ లేఖలో పేర్కొన్నారు. కృష్ణాజిల్లాలో గడిచిన ఖరీఫ్ సీజన్లో దాదాపు నాలుగు లక్షల ఎకరాల్లో రైతులు సార్వా పంట సాగు చేశారు. ఇందుకుగాను 10 లక్షల నుంచి 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. వారి అంచనాలకు తగ్గట్టు గానే ధాన్యం దిగుబడులు 11 లక్షల మెట్రిక్ టన్నుల వరకు వచ్చాయి. ఈ ధాన్యాన్ని జిల్లాలో గల రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులు తమ ఇష్టం వచ్చిన మిల్లర్లకు అమ్ముకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఫలితంగా గత ప్రభుత్వంలో మాదిరి కాకుండా ఈ ఏడాది ధాన్యం అమ్మకాల విషయంలో కొంత సులభతరాన్ని రైతులు చవిచూశారు. కాని కొనుగోళ్లు పూర్తిస్థాయిలో జరగకపోవడంతో ప్రస్తుతం రైతులు పలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఈ ఏడాది జనవరి వరకు దాదాపు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయడం జరిగిందని లెక్కలు చెబుతున్నాయి. ఈ లెక్కన ఇంకా ఐదు లక్షల టన్నుల ధాన్యం రైతుల వద్ద నిల్వలుగా ఉన్నాయి. వీటిని అమ్ముకోడానికి రైతులు దిక్కులు చూడాల్సి వస్తోంది. రైతుల మొర ఆలకించేవారు మాత్రం కానరావడం లేదు. రైతు సేవా కేంద్రాలు ధాన్యం కొనుగోలు బాధ్యతను మిల్లర్లు పై పెట్టి బాధ్యత నుంచి తప్పకుంటున్నాయి. మరోపక్క మిల్లర్లు తమకు కేటాయించిన కోటా పూర్తయ్యిందని సాకులు చెబుతున్నారు. అధికారులు అదనపు కొనుగోలు కోసం ప్రకటనలకు పరిమితం అవుతున్నారు. దీంతో కృష్ణా జిల్లాలో రోజు రోజుకు నిరాశకు గురవుతున్న అన్నదాతలు దిక్కుతోచని స్థితికి చేరుతున్నారు. ఇదిలా వుండగా కష్టనష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అక్కడక్కడా మిల్లర్లు తమకు అనుకూలంగా బేరసారాలు కొనసాగిస్తున్నారు. ఖరీఫ్ ధాన్యం బస్తాకు 1725 రూపాయల మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించగా కారుచౌకగా కొనుగోలు చేసి రైతుల అవసరాలను సొమ్ము చేసుకోవడానికి కొందరు మిల్లర్లు ప్రయత్నిస్తున్నారు. దానిలో భాగంగా బస్తా ధాన్యాన్ని 1450 నుంచి 1500 రూపాయలకు కొనేందుకు కొందరు మిల్లర్లు బెట్టు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆ ధరకు రైతులు తమ ధాన్యాన్ని తెగనమ్ముకుంటే బస్తాకు 225 రూపాయలు నుంచి 275 రూపాయల నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. ఈ రీతిగా సతమతమవుతున్న రైతును ప్రభుత్వం తక్షణం ఆదుకోవాల్సి ఉంది. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తమరు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఆ హామీ పూర్తి స్థాయిలో అమలు జరిగేందుకు తగిన చర్యలు తీసుకోగలరు. కృష్ణా జిల్లాలో నెలకొన్న రైతుల దుస్థితిపై ఎమ్మెల్యేలు పెదవి విప్పాల్సి ఉంది. ప్రభుత్వం ముందుకొచ్చి రైతుల వద్ద ఉన్న మిగిలిన ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. మద్దతు ధర ఏమాత్రం తగ్గకుండా బస్తాకు 1725 రూపాయలు ధర దక్కే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఇందుకు అవసరమైన ఆదేశాలు వెంటనే ఇవ్వాలని పీకల్లోతు బాధల్లో ఉన్న అన్నదాతలను ఆదుకోవాలని సీఎం చంద్రబాబును డి.వై. దాస్ తన లేఖలో కోరారు.

## మూడు క్యాన్సర్లు.. ఒక విజయ గాథ!



**విజయవాడ మేజర్ న్యూస్ :** లించ్ సిండ్రోమ్‌తో బాధపడుతున్న రోగిలో మూడు మెటాక్రోనస్ క్యాన్సర్లకు సంబంధించిన అరుదైన, సంక్లిష్టమైన కేసుకు మంగళగిరి అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ విజయవంతంగా చికిత్స చేసింది. రోగి మొదట రొమ్ము క్యాన్సర్ బారినపడగా, చికిత్సలో భాగంగా ఆమె శస్త్రచికిత్స చేయించుకున్నారు. తరువాత సహాయక చికిత్సలలో భాగంగా కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ చేయించుకున్నారు. 2019లో, సాధారణ పరీక్షలలో భాగంగా ఆమెకు నాలుక క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. కణితిని తొలగించడానికి ఆమెకు శస్త్రచికిత్స జరిగింది, తరువాత తదుపరి చికిత్స కోసం కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ చేయబడ్డాయి. ఆమెకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించగా, 2024లో ఎడమ పెద్దప్రేగులో కణితి ఉన్నట్లు నిర్ధారణ అయింది. తదుపరి పరీక్షలలో ఎడమ పెద్దప్రేగు దిగువ భాగంలో కూడా పెద్దప్రేగు క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారించబడింది. పెద్దప్రేగు యొక్క ప్రభావిత భాగాన్ని తొలగించడానికి ఆమెకు విజయవంతంగా శస్త్రచికిత్సతో చికిత్స అందించబడింది. ఆ తర్వాత క్యాన్సర్ తిరిగి రాకుండా నిరోధించడానికి కీమోథెరపీని అందించారు. సమగ్రమైన, బహుళ విభాగ చికిత్సా విధానానికి డాక్టర్ ఎన్. సుబ్బారావు, డాక్టర్ కళ్యాణ్ పోలవరపు, డాక్టర్ మణికుమార్ ఎస్, డాక్టర్ ఇషాంత్ ఐ నాయకత్వం వహించారు. ఒకే రోగిలో మూడు మెటాక్రోనస్ క్యాన్సర్లను దృష్టిలో ఉంచుకుని చేసిన జన్యు నిర్ధారణ పరీక్షల ద్వారా రోగికి లించ్ సింద్రోమ్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ చికిత్స తమ ఆంకాలజీ బృందం యొక్క అధునాతన సామర్థ్యాలను, ఆధునిక క్యాన్సర్ చికిత్సలో జన్యుపరమైన పరిజ్ఞానం యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుందని సిటీఎస్ఐ దక్షిణాసియా సీఈఓ హరీష్ త్రివేది పేర్కొన్నారు.

## హోమ్ లిఫ్ట్స్ బ్రాండ్ ఎలైట్ ఎలివేటర్స్ పోర్ట్‌ఫోలియో విస్తరణ



**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రీమియం హోమ్ లిఫ్ట్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఎలైట్ ఎలివేటర్స్, తమ అత్యాధునిక ఎలైట్ ఎక్స్ 300, ఎక్స్300 ప్లస్ హోమ్ లిఫ్ట్‌లను విడుదల చేయటం ద్వారా సాహసోపేతమైన రీతిలో అడుగు ముందుకు వేస్తోంది. దాని ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోకు ఈ వినూత్న జోడింపులు ఆధునిక గృహ చలనశీలతలో కొత్త యుగాన్ని సూచిస్తాయి. లగ్జరీ, అధునాతన సాంకేతికత, పర్యావరణ పరిరక్షణను మిళితం చేస్తాయి. 2025 నాటికి యుఎస్ఏ, కెనడా వంటి కొత్త భౌగోళిక ప్రాంతాలలో తమ మార్కెట్ ఉనికిని, కార్యకలాపాలను విస్తరించే ప్రణాళికలతో, కంపెనీ హోమ్ లిఫ్ట్ అనుభవాన్ని పునర్నిర్వచించనుంది. అదే సమయంలో దాని వృద్ధి ప్రయాణంలో కొత్త మైలురాళ్లను చేరుకుంటుందని ఎలైట్ ఎలివేటర్స్ ఎండి, సీఈఓ విమల్ బాబు తెలిపారు.

## మార్చి 11న ఐక్యూ నియో 10ఆర్ లాంచ్ యువ యూజర్లు, గేమర్లకు..



**విజయవాడ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :** యువ యూజర్లు, గేమర్లు, టెక్ ఔత్సాహికుల కోసం రూపొందించిన ఐక్యూ నియో 10ఆర్ ను మార్చి 11న విడుదల చేయనుంది. స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ఆపరేటింగ్ సిస్టంపై పనిచేసే ఈ ఫోన్ 1.7ఎంఐఎన్ టుటూ స్కోర్‌తో టాప్ టైర్ పెర్ఫార్మెన్స్‌ను అందిస్తుంది. గేమర్లు 6043ఎంఎరా వేపర్ కూలింగ్ ఛాం ర్, 2000 హెర్ట్జ్ తక్షణ టచ్ శాంప్లింగ్ సహాయంతో 5 గంటల వరకు స్థిరమైన 90 ఎఫ్పిఎస్ అనుభవాన్ని పొందుతారు. ఇది 80వాట్ ఫాస్ట్ ఛార్జిం గ్‌తో భారతదేశం స్లిమ్ 6400 ఎమ్ఏహెచ్ బ్యాటరీ (7.98 మిమీ) కలిగి ఉంది. 1.5కే అమోఎల్ఈడీ డిస్ప్లే అద్భుతమైన విజువల్స్‌ను అందిం చగా, 50 ఎంపీ సోనీ పోర్ట్రెయిట్ కెమెరా, 32 ఎంపీ ఫ్రంట్ కెమెరా హై క్వాలిటీ షాట్స్ ను క్యాప్చర్ చేస్తాయి. రేజింగ్ బ్లూ, మూన్ నైట్ టైటానియం రంగుల్లో లభించే ఐక్యూ నియో 10ఆర్ హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్లను పునర్నిర్వచించింది.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** గురువారం ఉదయం విజయవాడ పటమటలోని కోనేరు బసవయ్య చౌదరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించిన రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) వివేక్ యాదవ్



కృష్ణా - గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ) నుంచి పరిశీలిస్తున్న కలెక్టర్ డా. జి.లక్ష్మీ



గురువారం ఉదయం విజయవాడ పటమటలోని కోనేరు బసవయ్య చౌదరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



గురువారం జగ్గయ్యపేటలోని గెంటేల వెంకట జోగయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ గాంధీనగర్ చిట్టూరి మున్సిపల్ స్కూల్లో ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏ విద్యాసాగర్, వారి సతీమణి సుధారాణి



## పామర్రులో ఓటు వేసిన వర్ల కుటుంబం



**పామర్రు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య కుటుంబ సభ్యులతో కలిసి పామర్రు కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో భాగంగా గురువారం జరిగిన ఎన్నికల ప్రక్రియలో ఆయన కుమారులు, కోడళ్ళు, కుమార్తె, అల్లుడుతో కలిసి పోలింగ్ కేంద్రానికి విచ్చేసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పామర్రులో ఓటింగ్ సరళని పరిశీలించిన అభ్యర్థి ఆలపాటి



**పామర్రు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :** గురువారం జరిగిన పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ పామర్రు నియోజవర్గంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. పామర్రులోని కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ జరుగుతున్న తీరును ఎన్నికల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలింగ్ శాతం, పోలింగ్ జరుగుతున్న విధానం గూర్చి పార్టీ నాయకులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, వల్లూరుపల్లి గణేష్ తదితరులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీకి సానుకూల ఫలితం వెలువడుతోందని ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ తనకు మెజార్టీ ఓట్లు లభిస్తున్నాయని పేర్కొంటూ గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు.

## పామర్రు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ, గుడివాడ డీఎస్పీ



**పామర్రు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :** కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు పరిశీలించారు. పామర్రులోని కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన బందోబస్తు తదితర వివరాలను స్థానిక సీఐ వి.శుభాకర్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలింగ్ కేంద్రం లోపల ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చేసిన ఏర్పాట్లను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈ పోలింగ్ కేంద్రాన్ని గుడివాడ డిఎస్పి వి.ధీరజ్ వినీల్ కూడా సందర్శించి తమ సిబ్బంది చేసిన ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలిపట్నం మేజర్ న్యూస్ :** శాసన మండలి కృష్ణ- గుంటూరు పట్టభద్రుల ఎన్నికలలో మచిలీపట్నంలోని హైని స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

## ఓటు హక్కు వినియోగించుకున్న ఆర్డీఓ కే.స్వాతి



**మచిలిపట్నం మేజర్ న్యూస్ :** శాసనమండలి కృష్ణ- గుంటూరు పట్టభద్రుల ఎన్నికలలో మచిలీపట్నంలోని హైని స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న బందర్ రెవిన్యూ డివిజనల్ అధికారి కే స్వాతి

## ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి కొల్లురవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడమే ధ్యేయంగా యువత ముందుకొచ్చి ఓట్లు వేస్తున్నారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో ఓటు హక్కు వినియోగించుకున్న అనం తరం మీడియాతో మాట్లాడా రు. ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు తథ్యమన్నారు. ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవాలనే తపన ఓటు వేసేందుకు వస్తున్న యువ తలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సాధారణ ఎన్నికల మాదిరిగా క్యూలైన్లలో నిలబడి ఓటు వేసేందుకు రావడం సంతోషంగా ఉంది. కూటమి నాయకులు ఓటింగ్ కోసం వచ్చే వారికి అన్ని రకాల సహా య సహకారాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి సాకారమవుతుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఓటు మన హక్కు. ఓటు వేయడం మన బాధ్యత ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఓటు చాలా విలువైనది.గ్రామాల్లో వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలలి.పట్టభద్రులు, ఉపాధ్యాయులు అంగన్వాడీ, ఆశా వర్కర్లు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షణలో కూటమి నాయకులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం మచిలీపట్నంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షణలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, జనసేన పార్టీ మచిలీ పట్నం ఇన్చార్జి బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, మండల పార్టీ తెలుగుదేశం అధ్యక్షులు కుంచే నాని జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన శాసనమండలి ఎన్నికలు



**పామర్రు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :** కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు పామర్రు నియోజకవర్గంలో గురువారం ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గ పరిధిలోని పామర్రు, పమిడిముక్కల, తోట్లవల్లూరు, పెదపారుపూడి, మొవ్వ మండల కేంద్రాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరిగాయి. ఉదయం 11 గంటల వరకు కొంచెం మందకొడిగా సాగినా అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుండి ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులూ తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ విషెస్ సమయానికి అన్ని పోలింగ్ కేంద్రాలలోను ఓటింగ్ ప్రక్రియ ముగిసింది. నియోజకవర్గంలో మొత్తం 9 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పామర్రు మండలంలో 1757 ఓట్లకు గాను 1305 ఓట్లు, పమిడిముక్కల మండలంలో 1286 ఓట్లకు 954 ఓట్లు, తోట్లవల్లూరు మండలంలో 1309 ఓట్లకు గాను 923 ఓట్లు, పెదపారుపూడి మండలంలో 822 ఓట్లకు గాను 564 ఓట్లు, మొవ్వ మండలంలో 1260 ఓట్లకు గాను 882 ఓట్లు వంతున పోలయ్యాయి. నియోజకవర్గంలో మొత్తం 6434 ఓట్లకు గాను 4628 ఓట్లు పోలవడంతో 72% ఓటింగ్ నమోదయింది.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



**కృత్తివెన్ను ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :** మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. మండలంలో 73.50% పోలింగ్ నమోదైనట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. సంఘమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. మండలంలో 815 ఓట్లు గాను 5 74 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఎన్నికల సరళిని పరిశీలించారు. జడ్పీటీసి మైల రత్నకుమారి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎస్సై పైడి బాబు ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



**కంచికచర్ల ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :** కంచికచర్ల లో ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకై పోలీస్ శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఓటింగ్ విధానాన్ని, శాంతి భద్రతలను డిసిపి కె ఎమ్ మహేశ్వర రాజు పరిశీలించారు. డిసిపితో గ్రామీణ సిఐ డి. చవాన్ ఉన్నారు

## ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం, సంపూర్ణం



**పెడన, మేజర్ న్యూస్:** ఉమ్మడి కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. బి జి కే జడ్పీ హైస్కూల్‌లో పట్టభద్రుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి బార్లు తీరారు. పట్టణంలో మొత్తం పోలింగ్ సమయం ముగిసే సమయానికి 82.14% శాతం ఓట్లు పోలయాయని ఎన్నికల అధికారి కె. అనిల్ కుమార్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తన సతీమణితో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం స్వల్పంగా ఓటు నమోదు కార్యక్రమం ప్రారంభం కాగా మధ్యాహ్నం నాటికి ఎక్కువ పర్సంటేజీ నమోదు అయిందని ఓటర్లు బార్లు తీరారని ఎన్నికల అధికారి పేర్కొన్నారు. పెడనలో మొత్తం 745 ఓట్లకు గాను బూత్ నెంబర్ 171 లో 612 ఓట్లు, బూతు నెంబర్ 172 లో, 644 కు గాను 503 ఓట్లు నమోదు అయ్యాయని ఎన్నికల అధికారి తెలిపారు. గూడూరు మండలంలో మొత్తం 946 ఓట్లు గాను 723 ఓట్లు పోలయ్యాయని దీంతో 76.44% శాతం నమోదయిందని అన్నారు. ఈ ఎన్నికలలో ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేలా ఏ.ఎస్పీ పి సత్యనారాయణ, డిఎస్పి చప్పిడి రాజా ఆదేశాలతో సిఐ నాగేంద్రప్రసాద్ పర్యవేక్షణలో స్థానిక ఎస్సై జి.సత్యనారాయణ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థుల, కార్యకర్తలు పోలింగ్ కేంద్రాలకు దూరంగా నిర్దేశించిన స్థలాలలో ఓటర్లను ఆకర్షించేలా ఎన్నికల ప్రచారాలు నిర్వహించారు

## ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీపీ వైస్ ఎంపీపీ



**కంచికచర్ల ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ లో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపీపీ మలక్ బషీర్,వైస్ ఎంపీపీ వైసీపీ పార్టీ అధ్యక్షులు బండి మల్లికార్జున రావు లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు

## ప్రజలకు మంచి జరుగుతుందనే కూటమి ఓట్లు : ఎమ్మెల్యే వెనిగండ్ల



**గుడివాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రానికి, ప్రజలకుమంచి జరుగుతుందనే ఆశయంతోనే పట్టభద్రులు కూటమికి ప్రభుత్వానికి ఓట్లు వేశారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. రావి టెక్స్టైల్ సమీపంలోని పాత టీడీపీ కార్యాలయం వద్ద కూటమి నాయకులు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుడివాడ నియోజకవర్గంలో 69 శాతం పైగా పోలింగ్ నమోదు కావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వంపై పట్టభద్రులు నమ్మకం ఉంచారన్నారు. వైసీపీ ముసుగులో పోటీ చేస్తున్న లక్ష్మణరావుకు పరాభవం తప్పదన్నారు. ఆయనకు 20 శాతం ఓట్లు రావడం గగనమన్నారు. పట్టభద్రులందరూ ఏకపక్షంగా కూటమి అభ్యర్థి అలపాటి రాజాకు మద్దతు తెలిపారన్నారు. అనతరం ఎన్నికల పరిశీలకులు ఏపీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నూకాలమ్మను కూటమి నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టీడీపీ పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో 6 217 ఓట్లు పోలింగ్ తో 68.89% నమోదు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్‌లో స్థానిక శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుండే పోలింగ్ బూత్ ల వద్ద పట్టభద్రులు తమ ఓటు హక్కులను వినియోగించుకునేందుకు బారులు తీరి నిలిచారు. నియోజవర్గంలో 68.89% పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు గురువారం సాయంత్రం తెలిపారు. కృష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం జరిగిన పోలింగ్లో నియోజకవర్గంలో మొత్తం9014 ఓట్లు ఉండగా అందులో 6,217 ఓట్లు పోలై 68.89% పోలింగ్ నమోదయింది. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 10 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అవనిగడ్డ మండలంలో రెండు పోలింగ్ కేంద్రాలలో 2077 ఓట్లకు గాను 1420 ఓట్లు పోలయ్యాయి అందులో పురుషులు 890, మహిళలు 530 మంది ఓట్లు వినియోగించుకోగా 68.4% పోలింగ్ నమోదయింది.కోడూరు మండలంలో 1461 ఓట్లకు గాను 934 మంది ఓట్లు వేయగా అందులో పురుషులు 595 మహిళలు 339 ఓట్లు వేగా 65.96% నమోదయింది నాగాయలంక మండలంలో 1100 మందికి గాను 767 ఓట్లు పోలయ్యాయి అందులో పురుషులు 477 మహిళలు 290 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 69.7.2% పోలింగ్ నమోదయింది మోపిదేవి మండలంలో 1190 ఓట్లకు గాను 872 మంది ఓటు హక్కు వినియోగించుకొనగా అందులో పురుషులు 5 55 మహిళలు 317 మంది ఓటు హక్కు వినియోగించుకొనగా 73.24% పోలింగ్ నమోదయింది చల్లపల్లి మండలానికి సంబంధించి 2023 ఓట్లకు గాను 1420 ఓట్లు పోలవ్వగా అందులో పురుషులు 798 మంది మహిళలు 618 పోస్టల్ బ్యాలెట్ 4 ఓట్లు పోల్ అవ్వగా 70 శాతం పోలింగ్ నమోదయింది ఘంటసాల మండలానికి సంబంధించి 1217 మంది ఓటర్లకు గాను 808 మంది ఓటు హక్కు వినియోగించుకోనగా అందులో పురుషులు 478 మహిళలు 330 ఓటు హక్కును వినియోగించుకోగా 66.9% పోలింగ్ నమోదయింది మొత్తం నియోజకవర్గంలో 9 0 1 4 ఓట్లకు గాను 6217 మంది ఓటు హక్కు వినియోగించుకొనగా అందులో పురుషులు 3793 మహిళలు 24 24 మంది తమ ఓటు హక్కును వినియోగించు కోవడంతో 68.89% పోలింగ్ నమోదయింది.



## అక్షరాస్యులు ఓటు వేసి స్ఫూర్తిని చాటాలి



**గన్నవరం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ పోలింగ్‌లో భాగంగా గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన సతీమణి జ్ఞానేశ్వరితో కలసి పోలింగ్ కేంద్రానికి వచ్చి ఆయన ఓటు వేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఓటు అనేది ప్రజాస్వామ్యం ఇచ్చిన హక్కు అని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా ఓటు వేసేందుకు ముందుకు రావాలని అన్నారు. అక్షరాస్యులు ఓటు వేసేందుకు ముందుకు వస్తే ప్రజాస్వామ్యం ప్రఢవిల్లుతుందని చెప్పారు. ప్రజాస్వామ్యం ఇచ్చిన హక్కు ఓటు.. ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఓటింగ్ శాతం ఎక్కువ వచ్చేలా ప్రతి ఒక్కరు బాధ్యతతో పని చేయాలని యార్లగడ్డ సూచించారు.

## పట్టభద్రులంతా స్వేచ్ఛగా ఓటెయ్యాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల



**గుడివాడ, మేజర్ న్యూస్ :** పట్టభద్రులంతా పోలింగ్ కేంద్రాలకు వచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. గుడివాడ ఎస్పీఎస్ మున్సిపల్ పాఠశాలలో ఎమ్మెల్యే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నిక ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యం చైతన్యవంతులైన విద్యావంతులు పనిచేసే వారికి మద్దతుగా నిలవాలని బారులు తీరిన పట్టభద్రులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకురాలు నూకాలమ్మ, గుడివాడ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పార్టీ నాయకులు పంద్రాజు సాంబయ్య ఎమ్మెల్యే రాముతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.





## గుడ్లవల్లేరులో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గుడ్లవల్లేరులో ప్రశాంతంగా ముగిసింది. గుడ్లవల్లేరు ఎస్ఐఆర్ఎమ్ హైస్కూలు నందు ఏర్పాటుచేసిన 169/3, 170/3 రెండు బూత్ లలో ఉదయం 8 గంటలకు మందకొండిగా ప్రారంభమై 11 గంటల నుండి బారులు తీరిన ఓటర్లతో పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. రెండు బూత్ లలో 1481 పట్టభద్ర ఓటర్లకుగాను 1073 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు 72.45 శాతం పోలింగ్ జరిగినట్లు గుడ్లవల్లేరు మండల తహాశీల్దార్ బి.లోకరాజు తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా తమ ప్రతినిధులను ఎన్నుకోవడానికి వికలాగులు, పక్షవాతం, వివిధ రకాల వ్యాధి బాధితులు, చంటి బిడ్డలతో తల్లులు, నడవలేకయున్న వృద్ధులు సైతం తరలివచ్చి ఓటింగ్ లో పాల్గొనడం విశేషం. డిప్యూటీ తహాశీల్దార్ రత్నకుమారి నేతృత్వంలోని రెవెన్యూ, మహిళా పోలీసు బృందాలతో ఏర్పాటు చేసిన రెండు ప్రత్యేక కౌంటర్లలో ఓటర్లకు ఓటు వివరాలను తెలుపడం, సంశయాలు తీర్చడంతోపాటు మొబైల్ బ్యాంకింగ్ సైతం చేపట్టారు. పి హెచ్ సి సిబ్బంది అన్ని రకాల ఔషధాలతో ఏదైనా ఇబ్బంది తలెత్తితే తక్షణ వైద్య సేవలు అందించేందుకు కౌంటరు ఏర్పాటు చేసారు. అలాగే రెవెన్యూ ఇన్స్పెక్టర్ పొట్లూరి శివకుమార్ నేతృత్వంలో విఆర్వోలు శాయన ప్రకాష్, కె.వెంకన్న, లక్ష్మయ్య, మల్లిఖార్జున, భాస్కర్, రవిశరత్ తదితరులు, మరియు విఆర్ఏలు ఓటర్లకు మరియు పోలింగ్ సిబ్బందికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సకల సదుపాయాలు కలుగచేసారు. గుడ్లవల్లేరు తహాశీల్దార్ లోకరాజు గంటగంటకు పోలింగ్ సరళిని పరిశీలిస్తూ పర్యవేక్షించారు. ఎస్ఐ ఎన్ వి వి సత్యనారాయణ మరియు పోలీసు సిబ్బంది బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు. గుడివాడ డిఎస్పీ ధీరజ్ వినీల్, రూరల్ సిఐ లు బందోబస్తును పరిశీలించారు. గుడ్లవల్లేరులో ఒకటే ఓటింగ్ కంపార్టు మెంట్ ఏర్పాటు చేసిన 170/3 బూత్ వద్ద ఓటర్లు బారులుతీరి నిల్చొని వుండడం పరిశీలించిన గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం రెవెన్యూశాఖ సిబ్బందితో అప్పటికప్పుడు ఓటర్లకు కుర్చీలు ఏర్పాటు చేయించారు. అలాగే బూత్ లవద్ద కొంతమంది వ్యక్తులు అకారణంగా సంచరిస్తూ హైస్కూల్ ప్రాంగణం నుండి పదేపదే బయటకు లోపలకు తిరుగుతుండడం కనిపించింది.

**ఓటింగ్ సరళిని పరిశీలన :**

గుడ్లవల్లేరులో పోలింగ్ సరళిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. అలాగే కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తరపున కొసరాజు బాపయ్య చౌదరి, మల్లిపెద్ది సుబ్రమణ్యం, జంగం మోహనరావు, కొడాలి రామరాజు, చాపరాల బాలాజీ, పోలవరపు వెంకట్రావు, వల్లభనేని సుబ్బారావు, చాపరాల రాజా, వల్లభనేని రంగబాబు, నాన్జీ, పెన్నేరు రమేష్ లు, పేర్ని జగన్, తోట చిన్నారిలు, వైసిపి బలపరచిన పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు తరపున ఉపాధ్యాయ ప్రతినిధులు జి.శ్రీనివాస్, హరిశ్రీనివాస్, సిపిఎం బాధ్యుడు బివి శ్రీనివాస్, సిఐటియు ప్రతినిధి మేకల జయలక్ష్మి, మాలమహానాడు ప్రతినిధి గోత్రు నాగబాబు లు పోలింగ్ సరళిని పర్యవేక్షణ చేసారు.



## సీనియర్ పాత్రికేయుడు కుర్మా సురేష్ మృతి



గన్నవరం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ : ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు కుర్మా సురేష్ అనారోగ్యంతో గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సురేష్ కొంత కాలం ఆసుపత్రి చికిత్స పొందారు. ఇటీవల ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటివద్దనే వుంటున్నారు. ఐతే గురువారం మధ్యాహ్నం హటాత్తుగా అస్వస్థత గుర్తై మరణించారు. ఎన్నో ఏళ్లుగా పత్రికా రంగంలో వివిధ పత్రికలలో పని చేసి అపార అనుభవం గడించారు. అందరికీ సౌమ్యుడుగా పలువురు అధికారులకు, రాజకీయనాయకులకు ముఖ్యంగా గన్నవరం ప్రాంత ప్రజలకు సురేష్ తన వార్తలతో సుపరిచితమే. ఆయనకు భార్య, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. సురేష్ మృతి పట్ల జర్నలిస్టులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున జర్నలిస్టులు సురేష్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సురేష్ ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

## కౌమార దశలో పోషకాహారం అవసరం



ఘంటసాల, మేజర్ న్యూస్: ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల వారు వ్యవసాయ పాలటెక్నిక్ కళాశాల, ఘంటశాలలో సమతుల్య ఆహారం పై శిక్షణ నిర్వహించారు. కె.వి.కె సమన్వయ కర్త డా. డి. సుధారాణి సమతుల్య ఆహారం యొక్క ప్రాధాన్యతను వివరించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి. కృష్ణవేణి వివిధ ఆహార సమూహాలు, ఆహార పిరమిడ్, బాడీ మాస్ ఇండెక్స్, కౌమారదశలో ఉన్నవారికి పోషకాహార అవసరాలు, జాతీయ పోషకాహార సంస్థ, హైదరాబాద్ సిఫార్సు చేసిన రోజు వారి ఆహారం కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, విటమిన్లు & మినరల్స్ మొదలైనవి లభించే ఆహార వనరులు, తగినంత కేలరీలు, ప్రోటీన్లు, పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలతో కూడిన సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సస్య రక్షణ శాస్త్రవేత్త డా.కె. రేవతి, అగ్రికల్చర్ పాలటెక్నిక్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డీసిల్టింగ్ పనులు పూర్తిస్థాయిలో నిర్వహించాలి





విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : డిసిల్టింగ్ పనులు పూర్తి స్థాయిలో నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురు వారం ఉదయం సర్కిల్ 3 ఎరిధిలో గల మహానాడు రోడ్డు చివర గల బళ్ళం వారి వీధిలో ఉన్న గంట తిప్ప ఔట్పాల్ డ్రైన్ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో ఉన్న అవుట్ ఫాల్ డ్రైన్ ల లో నిరంతరం డీసెల్టింగ్ ప్రక్రియను పూర్తి చేస్తూ ఉండాలని, వర్షం పడిన రోడ్లుపైన నీరు నిల్వ ఉండకుండా వర్షపు నీరు సైడ్ డ్రైన్లలో ప్రవాహం ఉండేటట్టు చూసుకోవాలని, అధికారులు పర్యవేక్షిస్తూ మైనర్, మీడియం, మేజర్ డ్రైన్లను నిరంతరం డీసిల్టింగ్ చేస్తుండాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే వాహనాలను, సిబ్బందిని పెంచి వర్షాకాలం రాకముందే నగరంలో డీసిల్టింగ్ ప్రక్రియ మొత్తం పూర్తి అయ్యే టట్టు చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు. ఈ పర్యటనలో సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, సత్యకుమారి, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సంగమేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



నందిగామ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ : మండలంలోని దాములూరు కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సహిత సంగమేశ్వర స్వామి తిరుణాల మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు మహాశివరాత్రి పర్వదినాన లింగోద్భవ సమయంలో, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ పవన్ కళ్యాణ్,ఆలయ ఈవో నారాయణ నరసింహమూర్తి, ఉత్సవ కమిటీ సభ్యుడు గింజుపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు దాములూరు శ్రీనివాస్ శర్మ, వేద పండితులు యనమదల రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో పూలతో అలంకరించిన కళ్యాణ వేదికపైపార్వతీ సహిత సంగమేశ్వర స్వామి కళ్యాణం వేదమంత్రోచ్చారణ నడుమ వేడక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు,. పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు సంగమేశ్వర స్వామి కళ్యాణాన్ని శివనామస్మరణ నడుమ తిలకించారు. గురువారం సంగమేశ్వర స్వామికి పంచామృత అభిషేకాలు పుష్పార్చన పార్వతి అమ్మవారికి కుంకుమార్చనలు మూలమంత్ర హోమాధి క్రతువులు పూజలు జరిగాయి, గోళ్ళమూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి లింగోద్భవ సమయంలో స్వామివారికి 108 కేజీల పలు రకాల పుష్పాలతో అష్టోత్తర సహస్రనామ పుష్పాభిషేకం వేదోక్తంగా నిర్వహించారు, వాళ్ల గిరి గట్టుపై గల భవానీ శంకర స్వామి ఆలయంలో భవాని సహిత శంకర స్వామి వారి దివ్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు. కళ్యాణం నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి శ్రీనివాస్ దంపతులు నిర్వహించారు. ఆయా స్వామి వారి కళ్యాణ, పుష్పాభిషేక మహోత్సవాల్లో భక్తులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ కె.వెంకట్రావు



ఘంటసాల, మేజర్ న్యూస్ : డ్వాక్రా మహిళలకు యూనియన్ బ్యాంక్ అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో విజయం సాధించాలని యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ కె.వెంకట్రావు అన్నారు. ఘంటసాల వెలుగు కార్యాలయములో ఘంటసాల, చల్లపల్లి మండలలాలకు చెందిన డ్వాక్రా మహిళలకు మెగా ఎస్.హెచ్.జి. మేళా, రుణ అవగాహన సదస్సు ఘంటసాల యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎన్.లోవరాజు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. రీజనల్ హెడ్ వెంకట్రావు, డిప్యూటీ రీజనల్ హెడ్ విఆర్ఎం తాతాజీ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ డ్వాక్రా మహిళలకు అందిస్తున్న రుణ సదుపాయాల పై వారికి అవగాహన కల్పించారు. యూనియన్ బ్యాంకులను సద్వినియోగం చేసుకొని డ్వాక్రా మహిళలు మీరు ఎంచుకున్న రంగాల్లో ఎదగాలన్నారు. ఆర్థిక అవసరాలకు బ్యాంకు వినియోగించుకోవాలని ప్రైవేటు సంస్థల బారిన పడి మీరు నష్టపోవద్దన్నారు. అనంతరం పలు గ్రూపులకు రుణ మంజూరు పత్రాలను రీజనల్ హెడ్ వెంకట్రావు, డిప్యూటీ రీజనల్ హెడ్ తాతాజీ చేతులు మీదగా గ్రూపు లీడర్లకు అందించారు. రీజనల్ హెడ్ వెంకట్రావు, డిప్యూటీ హెడ్ తాతాజీ, ఎపిఎమ్ శ్రీనివాస రావు, సమాఖ్య ప్రెసిడెంట్ పార్వతిని సిబ్బంది ఘనంగా సన్మానించారు. ముందుగా ఘంటసాల వెలుగు కార్యాలయానికి యూనియన్ బ్యాంక్ తరుపున అందించిన వాటర్ డిస్పెన్సర్ను రీజనల్ హెడ్ వెంకట్రావు ప్రారంభించారు. రీజినల్ ఆఫీస్ అధికారులు చంద్రశేఖర్, కార్తీక్, చల్లపల్లి, కొడాలి, శ్రీకాకుళం బ్రాంచ్ మేనేజర్లు వెంకట్రావు, రవివర్మ, హరీష్, చల్లపల్లి, ఘంటసాల ఎపిఎమ్లు కె.శ్రీనివాసరావు, పాండు రంగ ప్రసాద్, ఘంటసాల వెలుగు సిసిలు ఝాన్సీ రాణి, వెంకట నరసమ్మ, నాగేశ్వరమ్మ, చల్లపల్లి సీసీ నిర్మ ల, ఎమ్ఎస్ ప్రెసిడెంట్ పార్వతి, బ్యాంకు సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద నిరోధక చర్యలు కచ్చితంగా ఉండాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : అగ్ని ప్రమాదక నిరోధక చర్యలు కచ్చితంగా ఉండాలన్నారు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. గురువారం ఉదయం 58వ డివిజన్, అజిత్ సింగ్నగర్, ఆంధ్రప్రభ కాలనీలోగల కార్తికేయ హాస్పిటల్ను సందర్శించి అగ్ని ప్రమాదక నిరోధక చర్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగర పాలక సంస్థ వారినో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందాలంటే కచ్చితంగా అగ్ని ప్రమాదక నిరోధక చర్యలు పాటించాలని అన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన వ్పుడు ఫైర్ ఎస్టింగ్విషర్ ద్వారా అగ్నిను ఎలా ఆర్పుతారు, ప్రజల భయభ్రాం తులకు గురవకుండా వారిని అగ్ని నుండి ఎలా కాపాడుతారు వంటి అంశా లపై అక్కడున్న సిబ్బందితో స్వయంగా మాట్లాడి తెలుసుకున్నారు, హాస్పిటల్ మొత్తంలో ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఎక్కడెక్కడ ఉన్నాయి, అవి అక్కడ ఉన్నాయని ప్రజలకు తెలిసేటట్టు దారిలో రేడియం స్టిక్కర్లు అమర్చాలని, హాస్పిటల్ మొత్తంలో సెట్ బ్యాక్ లు సరిగా ఉన్నాయా లేదా అని, స్వయంగా తానే హాస్పిటల్ మొత్తం తిరిగి పరిశీలించారు. ఈ పర్యటనలో ఇంచార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి.సత్య కుమారి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోండి

విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం జక్కంపూడి ప్రాంతం మొత్తం పర్యటించి రోడ్లు, తాగునీరు, డ్రైన్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అక్కడ నివసిస్తున్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, వేసవికాలంలో త్రాగునీటి సరఫరాలో ఎటువంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అందుకు అనుగుణంగా ఉన్న చిన్న చిన్న రిపేర్లను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలుష్యం తగ్గించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంపొందించేందుకు మొక్కలను నాటాలని, వీధి దీపాలు మరమ్మతులు లేకుండా ఉండాలని, డ్రైనేజ్ సమస్యలు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలని, కమ్యూనిటీ హాల్ లో ఉన్న మరమతులను త్వరితగతిన పూర్తి చేసి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని, వ్యర్థాలను, నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ పారిశుధ్యంలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యకుమారి, పి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన మహాశివరాత్రి ఉత్సవాలు

## శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల రథోత్సవాన్ని ప్రారంభించిన పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం సాయంత్రం శ్రీకన్యకాపరమేశ్వరి రథం పై శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల రథోత్సవం కార్యక్రమాన్ని నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో భక్తులు, పోలీస్ అధికారులతో కలసి రధాన్ని లాగే కార్యక్రమమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర్ పోలీస్ కమిషనర్ ఈ రథోత్సవ కార్యక్రమంలో సిబ్బంది అందరూ ఎంతో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అవాంఛనీ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు, సిబ్బందికి తమ సూచనలు సలహాలు అందించారు. అనంతరం రథోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఫైర్, అంబులెన్స్ వాహానాలను పరిశీలించారు. ఈ రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు మాట్లాడుతూ... వేదమంత్రాలు, మేళతాళాలు, కళానృత్యాలు, కోలాటాల మధ్య భక్త జనసందోహంతో, ఊరేగింపు సందడిగా నేత్రపర్వంగా జరిగిందని, అందరికి ఆ శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివారు ఆయురారోగ్యాలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్తో పాటుగా డి.సి.పి.లు గౌతమిషాలి, కృష్ణమూర్తి నాయుడు, ఏ.డి.సి.పి.లు జి.రామకృష్ణ, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది నగర ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రి ఎవరి హయాంలో వచ్చిందో ప్రజలకు తెలుసు

### ఎమ్మెల్సీ అరుణ్ కుమార్




**నందిగామ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :** ఏదైనా ఒక నియోజకవర్గానికి మంత్రి వస్తున్నప్పుడు ఆ నియోజకవర్గానికి సంబంధించిన పరిస్థితులు, అభివృద్ధిపై క్షుణ్ణంగా తెలుసుకొని మాట్లాడితే చాలా బాగుంటుందని శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణ కుమార్ పేర్కొన్నారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును ఆయన వినియోగించుకున్నారు.అనంతరం మంత్రి సత్య కుమార్ చేసిన వ్యాఖ్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నలపై అరుణకుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిసి మాట్లాడు తున్నారో.. తెలియక మాట్లాడుతున్నారో అర్థం కావటం లేదన్నారు. వంద పడకల ఆసుపత్రి ఎవరు హయాంలో వచ్చిందో నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసన్నారు.మంత్రి సత్య కుమార్ను నందిగామ ప్రజల తరపున ఒకటే అడుగుతున్నాం నందిగామ ప్రజల లక్ష్యం వంద పడకల ఆసుపత్రి మాత్రమే కాదని నందిగామ ప్రజల లక్ష్యం వైద్య కళాశాలని ఆ వైద్య కళాశాలను కూడా వారు తీసుకువచ్చి వారి ఖాతాలో వేసుకుంటే వారు సాధించారని ప్రజలు, తాము కూడా నమ్ముతామన్నారు. ఎవరో చేసినా దానిని వారు చేశారని చెప్పుకోవడంలో అంతకన్నా హాస్యస్పదమైన విషయం మరొకటి ఉండదన్నారు.మేము శంకుస్థాపన చేసిన స్థలం నచ్చకపోతే మరొక చోట మీరు కొనుగోలు చేసి మరో ఐదు ఎకరాలు కొనుగులు చేసి ఆ స్థలంలో ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలని సూచించారు.ఇప్పుడున్న ఆస్పత్రి రెండున్నర ఎకరాల్లో మాత్రమే ఉందని భవిష్యత్తు అవసరాలకు అది ఏమాత్రం సరిపోదని తెలిపారు.ఇప్పుడున్న ఆస్పత్రి భవనాలను పడేసి 100 పడకల ఆసుపత్రి భవనం నిర్మాణం చేపడతామని చెబుతున్నారని.. అప్పటి వరకు ఆసుపత్రిని ఎక్కడ పెడతారు.. రోగుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వాలు, నాయకులు మరుతుంటారని.. ఎవరు వచ్చినా నందిగామ అభివృద్ధిని కాంక్షిస్తూ పని చేయాలి తప్ప ఏకపక్ష నిర్ణయాలతో ముందుకు సాగటం మంచిది కాదని చెప్పారు.ఇప్పటికైనా ఆసుపత్రి నిర్మాణ విషయంలో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నడుచుకోవాలని సూచించారు.

# తిరునాళ్లలో అలరించిన కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలు



**నందిగామ, జనవరి 27 మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరుగాంచిన నందిగామ మండలం దాములూరు కూడలి శ్రీ సంగమేశ్వర స్వామి తిరునాళ్ల మహోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళావేదికపై నటరాజ నాట్య కళామండలి వారిచే కూచిపూడి భరతనాట్యం జానపద నృత్యాలు, రేలారే రేలా ప్రదర్శనను అందర్నీ ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద సంస్కృతిక కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో స్ఫూర్తి కళ సంస్కృతిక సేవాసమితి అధ్యక్షురాలు మన్నే కళావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. కూచిపూడి, భరతనాట్యం,జానపద, రేలారే రేలా కళాకారులను కళావతి శాలవాతో మూమెంట్లతో సత్కరించారు.. సాయి కృష్ణా మహిళా కోలాట భజన మండలి సభ్యులను ఆమె సత్కరించారు.. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యుడు గింజుపల్లి శ్రీనివాసరావు, ఆలయ ఈవో నారాయణ నరసింహమూర, పలు గ్రామాల నాయకులు చెరుకూరు హైమారావు తోట నాగమల్లేశ్వరరావు, మన్నేపల్లి వినయ్ కుమార్, నేల వల్లి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.. సంస్కృతిక కార్యక్రమాలకు పల్లెల్లో ఆదరించి విజయవంతం చేయడం కళాకారులను ఆదరించి గౌరవించి సత్కరించడం అభినందినీయమని కళాకారులు సభాముఖంగా తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# ఘనంగా అంకమ్మ తల్లి జల బిందెల మహోత్సవం



**నందిగామ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :** పట్టణంలో రెవెన్యూ కాలనీ లోని అంకమ్మ తల్లి భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దుర్గాదేవి ఆలయాల్లో మహాశివరాత్రి తిరణాల మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినాన లింగోద్భవ సమయంలో భద్రకాళి సహిత వీరభద్ర స్వామి దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.గురువారం మేళ తాళాలు మంగళ వాయిద్యా నడుమ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం నుండి అంకమ్మ తల్లి జలబిందెల మహోత్సవం ఘనంగా నిర్వహించారు, ఆలయంలో మూలమంత్ర హోమాధి క్రతువులు భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది, పట్నంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి లింగోద్భావ సమయంలో 108 కేజీల తేనె, 18 రకాల సుగంధ ద్రవ్యాలతో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు ఆలయ ఉప ప్రధాన అర్చకులు దండిభట్ల బాలకృష్ణ శాస్త్రి, ముఖ్య అర్చకులు యడవల్లి సీతారామ ప్రసాద్, పవన్ కుమార్ల వేదమంత్రాలతో వేదోక్తంగా నిర్వహించారు.

## మంచి మెజారిటీతో ఆలపాటి విజయం




**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రానికి షాప్ చైర్మన్ రవి నాయుడు, టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమారులు వెళ్లి ఓటింగ్ సరళని, ఓటింగ్ జరుగుతున్న విధానాన్ని స్థానిక కూటమి శ్రేణులను, బూతు లెవల్ ఏజెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఓటు వేసి వచ్చిన వారు తమకు విజయ సంకేతాన్ని చూపిస్తున్నారని అంటే ఆలపాటి విజయం మంచి మెజారిటీతో మొదటి ప్రాధాన్య ఓటులోనే ఉండబోతుందని వారి పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి కూడా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. పలు పోలింగ్ కేంద్రాలకు రవి నాయుడు, గద్దె క్రాంతి కుమారులతో పాటు జనసేన నాయకులకు అమ్మిశెట్టి వాసు, తూర్పు నియోజకవర్గ టీడీపీ పరీక్షలకు వెలగపూడి శంకర్ బాబు ఉన్నారు.

## చిన్నారి వైద్య చికిత్సకు మైత్రీ ఫౌండేషన్ సాయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక చింత గుంటపాలెం ప్రాంతానికి చెందిన యార్లగడ్డ రియాన్ష్ అనే 13 నెలలు చిన్నారి పుట్టుకతోనే జన్యు లోపం వలన హైపోస్పాడియాస్ అనే వ్యాధితో బాధపడుతూ 3 సార్లు ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితిలో ఉండగా తండ్రి కూడా గత సంవత్సరం పాము కాటుతో చనిపోవడంతో ప్రస్తుతం ఇల్లు కూడా గడవక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మైత్రి ఫౌండేషన్ ప్రతినిధుల బృందం ఈరోజు ఆ చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం 30000 రూపాయలు చెక్ రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు కే.వేణు కుమార్, కార్యదర్శి డీ.రాధాకృష్ణ, సభ్యులు ఆంజనేయ ప్రసాద్,వక్కంటి రమాదేవి అనిల్,అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## పులిగడ్డలో వైద్య పరీక్షలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డలో 108 ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో జరిగిన వైద్య శిబిరంలో డాక్టర్ రియాజ్ 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రక్తపోటు ఉన్నవారికి సూచనలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం సి హెచ్ పి దీవెన ప్రమీల రాణి ఏ ఎన్ ఎం సుగుణ ఆశాలు నిర్మల కుమారి సుబ్బాయమ్మ బ్రమరాంబ పి ఈ ఓ స్వాతి డ్రైవర్ నాంచారయ్య లు వారి సేవలు అందించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999